## పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలి

-మంత్రి కొండా సురేఖ

**మిరుదొడ్డి, జనవరి 18, ప్రభాతవార్త:**

రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల అమలుకు ఇందిరమ్మ కమిటీలు వేయడం జరిగిందని దేవాదాయ, ధర్మాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మిరుదొడ్డి మండలకేంద్రంలోని సాయిబాలాజీ గార్డెన్‌లో శనివారం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీకమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి దుబ్బాక నియోజకవర్గంలోని దుబ్బాక, మిరుదొడ్డి, దౌల్తాబాద్, తొగుట, అక్బర్‌పేట-భూంపల్లి మండలాలకు చెందిన లబ్దిదారులకు చెక్కులను పంపిణీచేశారు. రేషన్‌కార్డులేని ప్రతినిరుపేద కుటుంబానికి రేషన్‌కార్డు అందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపుకలెక్టర్ అబ్దుల్‌హమీద్, ఆర్డీఓ సదానందం, దుబ్బాక మున్సిపల్‌చైర్మన్ గన్నె వనిత, వివిధపార్టీల నాయకులు మద్దెల రాజేశం, సుదర్శన్, రాజిరెడ్డి, తోట అంజిరెడ్డి, గొట్టం రాధాకృష్ణ, వల్లాల సత్యనారాయణ, సాన యాదగిరి, గొట్టం బైరయ్య తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట



వార్త

## నిరుపేదలకు ఆపన్నహస్తం సిఎంఆర్ఎఫ్

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్‌పూర్, జనవరి 18, ప్రభాతవార్త:**

ఆపదకాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్నహస్తం అందిస్తోందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్‌పరిధిలోని కిష్టారెడ్డిపేటకు చెందిన సందీప్‌కుమార్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈనేపథ్యంలో మెరుగైన వైద్యంకోసం స్థానిక ఎమ్మెల్యేద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం వైద్యంకోసం మంజూరైన 2లక్షల 50వేల రూపాయల విలువైన ఎల్‌వోసీ అనుమతి పత్రాన్ని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ నరసింహగౌడ్‌లు సందీప్ కుమార్‌కు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు అద్దెల్లి రవీందర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి పర్యటనలో ప్రోటోకాల్‌పై రసాభాస

**దుబ్బాక, జనవరి 18, ప్రభాతవార్త:**

దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్‌పేట-భూంపల్లి, దుబ్బాక మున్సిపాలిటీ, దౌల్తాబాద్ మండలాల్లో శనివారం దేవాదాయ, ధర్మాదాయ, అటవీశాఖమంత్రి కొండా సురేఖ పర్యటించి పలు అభివృద్ధిపనులకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈక్రమంలో మంత్రి కొండా సురేఖ పర్యటన ఆయా మండలాల్లో, మున్సిపాలిటీలో ప్రోటోకాల్‌పై రసభాస చోటుచేసుకుంది. ఇటు కాంగ్రెస్ అటు బిఆర్ఎస్ నాయకులు పోటాపోటీగా నినాదాలు చేశారు. దుబ్బాకన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ప్రోటోకాల్‌కు విరుద్ధంగా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడంతో బిఆర్ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనికితోడు ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండానే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేస్తున్నారని ఎమ్మెల్యేతో పాటు పార్టీ శ్రేణులు మండిపడ్డారు. ఇరు పార్టీల నాయకులు పెద్దయెత్తున నినాదాలు చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి, అక్కడ ఉన్న పోలీసులు జోక్యంచేసుకొని ఇరు పార్టీల నాయకులను చెదరగొట్టారు. దీంతో మంత్రి ఉద్రిక్తపరిస్థితుల మధ్యనే ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

**అభివృద్ధిపనులను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ..**

దుబ్బాకమున్సిపాలిటీలో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరితో కలిసి రూ.40లక్షలతో నిర్మించిన చిల్డ్రన్స్‌పార్కును ప్రారంభించారు. రూ.73లక్షలతో మానవవ్యర్థాల నిర్మూలన కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. భూంపల్లిలో రూ.1కోటి 56లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్‌ను మంత్రి ప్రారంభించారు. అలాగే దౌల్తాబాద్ మండలంలో పర్యటించి రూ.కోటి 54 లక్షలతో నిర్మించిన మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌ను ప్రారంభించారు. మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ మనుచౌదరితో కలిసి భూమిపూజ చేశారు. ఆయాకార్యక్రమాల్లో డిఈవో శ్రీనివాస్‌రెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌ఓ పల్వాన్ కుమార్, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, వివిధపార్టీల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల పోటా పోటీ నినాదాలు



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి కొండా సురేఖ

## ప్రయివేట్ వెంచర్లు ఉంటే రైతుభరోసా కట్

-అదనపు కలెక్టర్ మాధురి



చౌటకూరులో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మాధురి

**చౌటకూరు, జనవరి 18, ప్రభాతవార్త:**

సాగవుతున్న వ్యవసాయ భూముల్లో ప్రయివేటు వెంచర్లు, భవన నిర్మాణాలు ఉంటే ప్రభుత్వం అందించే రైతుభరోసాను అందచేయమని జల్లా అదనపుకలెక్టర్ మాధురి స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రమైన చౌటకూరులో సంక్షమపథకాల అమలుకై నిర్వహిస్తున్న సర్వేను మాధురి పరిశీలించారు. ఈసందర్భంగా అదనపుకలెక్టర్ మాధురి మాట్లాడుతూ అర్హులకు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలు (రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా) ఈనెల 26వ తారీఖు నుంచి అందించేందుకే గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ముందు ఏర్పాటుచేసిన ఓప్రయివేటువెంచర్‌ను, వెంచర్ ఏర్పాటుచేసిన వ్యవసాయభూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకున్నారా లేదా అని ఆరాతీసి వెంచర్ ధృవపత్రాలను అదనపుకలెక్టర్ పరిశీలించారు. పరిశీలించారు. నాలా కన్వర్షన్ తదితర అనుమతిపత్రాలను తనిఖీచేశారు. సర్వేలో తప్పులుదొర్లకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమపథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని మాధురి సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రవీణ, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ రాజు, జూనియర్ సహాయకులు మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## జైలు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలి

-జైలు శాఖ డిజిపి డాక్టర్ సౌమ్యమిశ్రా



జిల్లా జైలు నిర్మాణపనులు పరిశీలిస్తున్న జైలుశాఖ డిజిపి సౌమ్యమిశ్రా

**సిద్ధిపేట అర్బన్, జనవరి 18, ప్రభాతవార్త:**

జిల్లా జైలునిర్మాణ పెండింగ్‌పనులను త్వరగా పూర్తిచేయాలని జైలు శాఖ డిజిపి డాక్టర్ సౌమ్యమిశ్రా అన్నారు. సిద్ధిపేట అర్బన్ మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లిలో నిర్మిస్తున్న జిల్లాజైలు నిర్మాణపనులను శనివారం పోలీసు అధికారులతో కలిసి, నిర్మాణదశలో ఉన్న పనులను క్షుణంగా పరిశీలించి, సదుపాయాలు, అవసరమైన ప్రమాణాలు, నిర్దేశాలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. నిర్మాణపనులు త్వరగా పూర్తిచేసి ఉపయోగంలోకి తేవాలన్నారు. ఆమె వెంట సిపి డాక్టర్ అనురాధ, జైలుశాఖ ఐజి మురళిబాబు, డిఐజి శ్రీనివాస్, సంపత్, జైలు సూపరింటెండెంట్ దశరథం, సిఈ రాజయ్య, డిఈ సుధాకర్, ఎసిపి మధు తదితరులు ఉన్నారు.

## సింగాపూర్‌లో సిఎంను కలిసిన శ్రీనివాస్‌రెడ్డి



సింగాపూర్‌లో సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన శ్రీనివాస్‌రెడ్డి

**పాపన్నపేట, జనవరి 18, ప్రభాతవార్త:**

సింగాపూర్ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మండలంలోని మల్లంపేటవాసి సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షులు పుల్లన్నగారి శ్రీనివాస్‌రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. తెలంగాణ రైజింగ్ ప్రధాన ఎజెండాగా సింగాపూర్ పర్యటనను ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుతో కలిసి సిఎం నిర్వహిస్తున్న విషయం పాఠకులకు విదితమే. త్వరలో జరుగనున్న సింగపూర్ తెలుగుసమాజం స్వర్ణోత్సవ(50వ)వేడుకలకు హాజరు కావాలని శ్రీనివాస్‌రెడ్డి సిఎంకు ఆహ్వానపత్రికను అందచేశారు. తెలంగాణ రైజింగ్ కార్యక్రమానికి తమవంతు సహాయసహకారాలు అందించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తెలుగుసమాజం సభ్యులు ఉన్నట్లు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## 20వ తేదీలోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తిచేయాలి

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు

**గుమ్మడిదల, జనవరి 18, ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేయనున్న పథకాలద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం పరిశీలించారు. గుమ్మడిదలమండలం నల్లవల్లిగ్రామంలో సర్వే బృందం క్షేత్రస్థాయిపరిశీలన జరుపుతున్నతీరును తనిఖీచేశారు. కలెక్టర్ వెంట సంగారెడ్డి రెవిన్యూ డివిజన్ అధికారి రవీందర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఖిలేష్‌రెడ్డి, తహసీల్దార్ గంగాభవాని, ఎంపిడివో ఉమాదేవి, ఏవో శ్రీవివాస్, డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్‌రావు, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, మండల సర్వే అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిదేళ్లుగా సోలార్ ప్లాంట్ పన్ను ఎగవేత..!

### రికార్డుల్లో ఎందుకు లేదు...?



టేక్మాల్ మండలంలో సోలార్ ప్లాంట్లు నిర్మాణం చేసిన దృశ్యం

**సంగారెడ్డి బ్యూరో/ టేక్మాల్, జనవరి 16, ప్రభాతవార్త:**

కరెంట్ బిల్లు కట్టకపోతే విద్యుత్‌శాఖ అధికారులు ఇళ్లకు, ప్రయివేట్ కంపనీలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సైతం కరెంట్ సరాఫరానే నిలిపి వేస్తుంటారు. సూర్యరశ్మితో సోలార్ ప్లాంట్లు గ్రామ పంచాయతీలకు పన్ను కట్టక పోయినా ఫర్వాలేదు అనుకున్నారేమో, సోలార్ విద్యుత్ నిర్వాహకులు కరెంటోళ్లం మాకు పంచాయతీపన్ను ఉండదని అనుకున్నారో గాని దర్జాగా గ్రామ పంచాయతీలకు సుమారుగా ఎనిమిదేళ్లుగా పన్ను కట్టకుండా ఎగవేస్తున్న తీరు ఇది. మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలో మూడు సోలార్ ప్లాంట్లున్నాయి. గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులు గ్రామంలో ఉండే ఇళ్లు, ఇంటి నిర్మాణాలు, వ్యాపారాల నుంచి పన్నురూపంలో వచ్చే ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి ఖర్చు పెడతారు. టేక్మాల్ మండలంలో సోలార్ నిర్మాణానికి అసలు పంచాయతీ అనుమతులు ఉన్నాయా..? ఉంటే ఏవిధంగా ఇచ్చారు..? అనుమతులు ఇస్తే అది రికార్డుల్లోనఎందుకు ఉండదు..?ఉంటే ఎందుకు పన్ను కట్టడం లేదు. రికార్డుల్లోనఎందుకు ఉంచలేదు..? దీనివెనుక సూత్రదారులు ఎవరు..? ఇలా ఎన్నో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో పన్నురూపంలో లక్షల్లో పంచాయతీలకు నష్టం జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో కొన్నేళ్ల క్రితం నిర్మించిన సోలార్‌ప్లాంట్లు గ్రామ పంచాయతీలకు పన్ను ఎగవేస్తున్న వైనం ఇది. పచ్చని పంటలుపండే భూము లను సైతం కొనుగోలుచేసి మండలంలో పవర్ ప్లాంట్ పల్వంచ, మల్కాపూర్, దాదాయిపల్లి, సాలోజి పల్లి, కాద్లూర్, టేక్మాల్, హసన్‌మహ్మద్‌పల్లి, ఎల్లంపల్లి రెన్యూ పవర్ ప్లాంట్‌లో 250ఎకరాల విస్తీర్ణంలో నిర్మింపజేశారు. పల్వంచలో ఉన్న 150ఎకరాల సోలార్‌ప్లాంట్ నుంచి ఏడాదికి 6,8వేలు మాత్రమే చెల్లిస్తున్నారని, కొరంపల్లిలో రెన్యూ సౌరశక్తినపవర్‌ప్లాంట్‌లో 240ఎకరాల ప్లాంట్ నుండి పైసాకూడా కట్టలేదని తెలిసింది. మూడు ప్లాంట్ల పేరుతో కొన్నభూములు సుమారు 1800వేల ఎకరాలు అని తెల్సింది. లెక్క చూపేది కేవలం పైవే. ఈసోలార్ ప్లాంట్ల వ్యవహారం ఆయాగ్రామ పంచాయతీల్లో రికార్డుల్లో లేదు. ఇందుకుగాను సోలార్ ప్లాంట్ల యాజమాన్యం గ్రామాలకు ట్యాక్స్‌రూపంలో ఇచ్చేనిధులు మధ్యవర్తులే మాయం చేస్తున్నారు. ఏవ్యాపారవేత్త అయినా గ్రామ పంచాయతీకి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. పెద్ద మొత్తంలో సోలార్‌ప్లాంట్‌లు ఏర్పాటుచేసి తూతూ మంత్రంగా డబ్బులు చెల్లిస్తూ, అవికూడా రికార్డులలో లేకుండా జేబులు నింపుకుంటున్న పెద్దమనుషులు చాలా మందే ఉన్నారని తెలుస్తోంది. ఇందుకు అధికారులు సైతం తమమద్దతును ప్రకటించి అవినీతికి సహాయసహకారాలు అందజేస్తున్నట్లు వస్తున్న ఆరోపణలు కాదనలేని నిజం అనిచెప్పక తప్పదంటున్నారు. టేక్మాల్, హసన్‌మహ్మద్ పల్లి, ఎల్లంపల్లి, అచ్చన్నపల్లి, మల్కాపూర్, పల్వంచ, కోరంపల్లి, ఎలకుర్తి, సాలోజిపల్లి, కాద్లూర్ గ్రామాల పంచాయతీ కార్యదర్శులను వివరణ కోరగా ఇప్పటివరకు రికార్డుల్లోనలేదని, పన్నుకట్టనిది వాస్తవమేనన్నారు. తమ వద్ద జిపిల్లోనఏ రికార్డులు లేవన్నారు.

**జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య వివరణ:**

పైవిషయమై జిల్లా పంచాయతీ అధికారి యాదయ్యను వివరణకోరగా పంచాయతీ కార్యదర్శులకు వివరాలు తెలియకపోవడం ఏంటని సోలార్ నిర్మాణంలోనే ఎల్‌ఓసీ ఇచ్చేటప్పుడే గ్రామ పంచాయతీలకు ఆకంపెనీలకు సంబందించిన కాపీలను ఇవ్వాలన్నారు. సోలార్ నిర్మాణదశలోనే గ్రామ పంచాయతీలకు ట్యాక్స్ వస్తుందని, పంచాయతీ ట్యాక్స్ కట్టాల్సిందేనని కట్టనివిషయం తనదృష్టికి ఇప్పటివరకు రాలేదని, విచారించి చర్యలు తీసుకుంటామని, సోలార్‌ప్లాంట్లలో ఉన్న నిర్మాణానికి ఆఫీస్‌రూమ్స్, షెడ్స్ లాంటి వాటికిమాత్రమే పన్నుతీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. సోలార్ పలకలకు పన్ను ఉండదని, పూర్తివివరాలు తీసుకొని పన్నుకట్టని కంపెనీలకు నోటీసులు జారీచేసి కట్టించుకుంటామన్నారు.

# పట్నంవారానికి పటిష్టమైన బందోబస్తు

-సిపి డాక్టర్ అనురాధ



సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న సిపి డాక్టర్ అనురాధ

**కొమురవెల్లి, జనవరి 18, ప్రభాతవార్త:**

మండలకేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సంక్రాంతి పర్వదినం తర్వాత మొదటి ఆదివారంతో ప్రారంభమయ్యే పట్నంవారం జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు సిపి డాక్టర్ అనురాధ తెలిపారు. శనివారం మండలకేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయ పరిసర ప్రాంతాలు, దర్శన ప్రాంతాలను, విఐపి పార్కింగ్, జనరల్ పార్కింగ్, దర్శన ప్రదేశాలను ఆమె పరిశీలించారు. అనంతరం అమె పోలీసు అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధుల ప్రదేశానికి సరైన సమయానికి చేరుకోవాలన్నారు. దర్శనానికి వచ్చే భక్తులతో మర్యాదగా మాట్లాడాలన్నారు. క్యూలైన్‌లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందికలగకుండా ఎప్పటికప్పుడు తగుచర్యలు తీసుకోవాలన్నారు. సిసి కెమెరాలు 24గంటలు పనిచేసేలా చూడాలన్నారు. దొంగతనాలు, పిక్‌పాకెటింగ్ జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. అడిషనల్ డిసిపిలు 2, ఎసిపిలు 4, సిఐలు 14, ఎస్ఐలు28 మొత్తం 510మంది పటిష్టమైన బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం అమె కొమురవెల్లి పోలీసుస్టేషన్‌ను సందర్శించి టెంపుల్ ఆవరణలో పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. సమావేశంలో పోలీసు అధికారులు సుభాష్ చంద్రబోస్, సతీష్, శీను, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి కళ్యాణలక్ష్మీ గొప్ప వరం



చెక్కులను పంపిణీచేస్తున్న మంత్రి కొండా సురేఖ, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త:**

పేదవారికి కళ్యాణలక్ష్మీ గొప్పవరం అని రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ,ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. శనివారం మెదక్‌జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంటమండలం వడియారంగ్రామంలోని గోల్డెన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులపంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి, జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, చేగుంట తహసీల్దార్, సంబంధిత ప్రజాప్రతినిధులు, ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులపంపిణీ కార్యక్రమంలో పాల్గొని, చెక్కులనుపంపిణీ చేశారు. అనంతరం 33కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. మెదక్‌జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంటమండలానికిచేరుకున్న మంత్రి కొండాసురేఖకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ రాహుల్‌రాజ్ తదితరులు పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఎస్సీ ట్రాన్స్‌కో శంకర్, ఏడీఈ శృతి, సంబంధిత ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయికి ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

-పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటు

-పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

-తల్లితండ్రులు విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



పాఠశాలలో వంట గదిని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తున్న చేగుంట మండలం వడియారం జిల్లా పరిషత్ పాఠశాల పాఠశాలలో సేగల్ ఫౌండేషన్ 40 లక్షల రూపాయలతో మౌలిక వసతులు కల్పించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. ఎస్ఎస్‌సి విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలకు హాజరయ్యే విధంగా తల్లితండ్రులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. శనివారం చేగుంటమండలం వడియారం జిల్లాపరిషత్ పాఠశాలను కలెక్టర్ రాహుల్‌రాజ్ సందర్శించారు. ముందుగా జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణాన్ని, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, తరగతి గదులు, కిచెన్, డైనింగ్ హాల్స్‌ను పరిశీలించారు. తరగతి గదులలో కలెక్టర్ రాహుల్ రాజ్ ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థినీ విద్యార్థులకు పాఠాలు బోధించి సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాలలో వసతులు కల్పనకు సేగల్ ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయమని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించగా ఆశాజనకంగా ఉన్నాయని, ఎస్ఎస్‌సీలో ఉత్తమ ఫలితాలు తథ్యమన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులపై తల్లితండ్రులు ప్రత్యేకశ్రద్ధ తీసుకుని పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని కోరారు. హాజరు శాతం మెరుగుపడితే దానికి అనుగుణంగా ఫలితాలు ఉంటాయన్నారు. ప్రణాళికాబద్ధమైన ప్రత్యేక తరగతులు, ఫెయిల్ అయ్యే స్టూడెంట్స్‌పై ప్రత్యేకశ్రద్ధ, 10/10 సాధించే విద్యార్థుల సంఖ్య పెంపు యావరేజ్, బిలో యావరేజ్ స్టూడెంట్‌పై ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రణాళికలు రూపొందించడం ద్వారా ఉత్తమ విద్యాబోధన అందిస్తున్నామన్నారు. పదవతరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ప్రత్యేకశ్రద్ధతో పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వడియారం జిల్లాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లుచేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త:**

గణతంత్రదినోత్సవ వేడుకలకు శాఖలవారీగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదేశించారు. శనివారం కలెక్టర్‌లోని సమావేశ మందిరంలో వివిధశాఖల అధికారులతో గణతంత్రదినోత్సవ వేడుకలనిర్వహణపై సమీక్షించారు. సమగ్ర సమాచారంతో రిపబ్లిక్ డే ఇన్విటేషన్ కార్డ్స్ తయారు చేయాలని కలెక్టరేట్ ఏవోను ఆదేశించారు. శాఖల వారీగా చాపట్టబోయే కార్యక్రమాలపై కార్యాచరణ ముమ్మరం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అదనపుకలెక్టర్ నగేష్, జడ్పీ సిఈవో ఎల్లయ్య, డిఆర్వో భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, సంబంధిత ఇతరశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ




విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ విజయ్‌భాస్కర్

**అక్కన్నపేట, జనవరి18, ప్రభాతవార్త:** విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ విజయ్‌భాస్కర్ అన్నారు. శనివారం రోజున మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు షీటీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, బాలికలు, మహిళలకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్య సాధనకు ప్రయత్నాలు చేయాలన్నారు. మనిషి జీవితంలో విద్యార్థి దశ ముఖ్యమైనదని, ఈ సమయంలో చదువుకు సమయం కేటాయిస్తే భవిష్యత్తులో బాగుపడతారని లేదంటేజీవితాంతం ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఆకతాయిల అల్లర్లు, పొగడ్తలకు పడిపోయి మోస పోవద్దన్నారు. విద్యార్థు వారి తల్లితండ్రుల కష్టాలను మరిచి పోవద్దన్నారు. వారికి ఎలాంటి అవసరాలువచ్చినాలోన్‌యాప్స్ ద్వారలోన్లు తీసుకోవద్దని, బెట్టింగులు, మధ్యపానం, దూమపానం, గంజాయి లాంటి వ్యసనాలు ఆరోగ్యానికి హానికరమని, వాటికి బానిస కావద్దన్నారు. ప్రతీ విద్యార్థి కూడా వారికి ఉన్న హక్కులను చట్టాలను గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులను సరైన దారిలో నడిపించాల్సిన బాద్యత తల్లితండ్రులతో పాటు అధ్యాపకులకే ఉంటుందని గుర్తు చేశారు. ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న 100 లేదా షీటీమ్ నెంబర్ 8712667434నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, షీటీమ్ బృధం సదయ్య, ప్రశాంతి, కృష్ణ, శివకుమార్‌తో పాటు ఉన్నారు.

## ప్రజారోగ్యాన్ని గాలికి వొదిలేసిన ప్రభుత్వం

### బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జీ రవిందర్‌గౌడ్



మాట్లాడుతున్న రవిందర్‌గౌడ్

**హుస్నాబాద్‌టౌన్/అక్కన్నపేట, జనవరి18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వొదిలేసిందని బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ మండిపడ్డారు. శనివారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో గ్రామాలలో బెల్ట్‌షాపులను రద్దు చేస్తామని మెనిఫెస్టోలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినా ఇచ్చిన హామీని అమలు చేయకుండా వస్మరిస్తోందన్నారు. విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు ఏర్పాటు చేసి 24 గంటలు మద్యం విక్రయాలు జరుగుతుండడంతో అనేక మంది మద్యానికి బానిసై రోగాల బారిన పడి చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బెల్ట్‌షాపులను రద్దు చేయాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడట్టడంతో పాటు ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజుతో పాటు తదితరులు ఉన్నారు.

## సమాచార హక్కు చట్టం అమలు చేయాలి



మాట్లాడుతున్న కృష్ణయాదవ్

**నారాయణఖేడ్, జనవరి 18 ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టాన్ని ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు నీరుగారుస్తున్నారని ఆర్‌టీఐ సొసైటీ నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు కృష్ణయాదవ్ అన్నారు. శనివారం ఆయన నారాయణఖేడ్ పట్టణంలో ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ మండలంలో కొన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమాచారం కోరే వ్యక్తులకు సరైన సమాధానం, రికార్డులు ఇవ్వకుండా అవినీతి పరులకు మద్దతు ఇస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. సెక్షన్ 4 ప్రకారం సమాచారం కోరే వారికి మాతృ భాషలోనే ఇవ్వాలని అన్నారు. ఉన్న నిబంధనాలను పట్టించుకోకుండా ఆంగ్లంలో ఇస్తున్నారని అన్నారు. త్వరలో అన్ని గ్రామాల్లో ఆర్‌టీఐ సమాచారం సొసైటీ యూనియన్ కమిటీలు వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబదాస్, మహేష్, పవన్, భారత్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంగెం సబ్ స్టేషన్ లో విద్యుత్ అంతరాయం

**కేశంపేట జనవరి 18 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని సంగెం, సబ్ స్టేషన్ పరిధిలో ,సంగెం, పుట్టొని గూడా గ్రామాలలో ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి చేస్తున్నట్లు ఏయి ఈశ్వర్ తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదా రులు గ్రహించి సహకరించాలని విద్యుత్ వినియోగదారులను కోరారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

### డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్



మాట్లాడుతున్న డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 18, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ పిలుపునిచ్చారు. డిబిఎఫ్ చేపట్టిన 75 ఏళ్ల భారత రాజ్యాంగ ఉత్సవాలలో బాగంగా శనివారం నాడు రామాయంపేటలో భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు జరిగింది. ఈ సదస్సులో శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగలోని స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావాన్ని మనువాదులు జీర్ణించుకోలేక అంబేద్కర్‌పై భారత రాజ్యాంగంపై అనుచిత వాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. సమాన హక్కులను కల్పించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను హక్కుగా చేసుకోవాలన్నారు. అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామి పథకం అమలులో కేంద్రం నిర్లక్ష్యం వల్ల కూలీలకు పనులు కల్పించకపోవడం, చేసిన పనికి వేతనాలు సకాలంలో అందకపోవడంతో ఉపాధి హామి పనులపై కూలీలు విముఖత చేపరన్నారు. కనుక ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామిని 20 రోజుల పనిదినాలను షరతు ఎత్తివేయాలన్నారు.

అదే విధంగా ఎకరంలోపు భూమి ఉన్న రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసానుఅమలు చేయాలన్నారు. డిబిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దుభాషి సంజీవ్, కాళ్లకల్ నర్సింలు, దయాసాగర్‌లు మాట్లాడుతూ అసమానతలు ఆకలి, అవమానాలులేని మానవ గౌరవంతో జీవించేందుకు ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. రాజ్యాంగం, హక్కులు, చట్టాలు, పథకాలపై అవగాహన పెంపొందించుకొని దళిత బహుజనులు వాటిని అందుకుని అమలు చేసుకునే విధంగా మార్చాలన్నారు. గ్రామ, గ్రామ డిబిఎఫ్ కమిటీలను నిర్మాణం చేసి అంబేద్కర్, పూలే మహనీయుల సిద్ధాంత పునాదిగా సామాజిక, రాజకీయ కార్యకర్తలను తయారు చేసి నాయకులుగా ఎదిగేందుకు తోడ్పాటును అందించాలన్నారు. కౌలు రైతులకు రైతుభరోసా ఇవ్వకుండా కాంగ్రెస్‌ఎన్నికల హామిని మరిచి దగా చేసిందన్నారు.

పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలను, ఉపాధిహామి పని ప్రదేశాలను, దళిత వాడలను సందర్శించి వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికిఉద్యమం చేపట్టాలన్నారు. కార్యకర్తలు అంకితభావం, క్రమశిక్షణతోపనిచేయాలని మద్యం, మూఢనమ్మకాలకు దూరంగా వుండాలన్నారు. అంబేద్కర్‌ను అవమానపరిచిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలన్నారు. తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులపై దాడిచేసిన మతోన్మాద దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. భారత రాజ్యాంగ లక్ష్యాలను గడప గడపకు అందించడమే డిబిఎఫ్ ధ్యేయమన్నారు. అనంతరం దివ్య కమిటీలో కొంతమందిని చేర్చుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బేకరి చంద్రం, మనుబోతు నరేష్, బ్యాగరి రాజు, గట్టుప్రశాంత్, తోటమీది చంద్రం, శివప్రసాద్, బైండ్ల మంజుల, బండారి యాదగిరి, చాతిరి పరుశురాములు, కట్ట రాజు, యువకులు స్వామి, నరేష్, రైతులు మరియమ్మ, కమలమ్మ, కనకవ్వ, రవి పాల్గొన్నారు.

# ఆ నలుగురికి లై డిటెక్టర్ పరీక్షలు నిర్వహించాలి

### టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ డిమాండ్

**రామాయంపేట, జనవరి 18, ప్రభాతవార్త :** టీఆర్ఎస్‌పార్టీలో ఉన్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, ఎమ్మెల్సీ కవిత, సంతోష్ రావులకు నార్కో అనాలసిస్ పరీక్ష మరియు లైవ్ డిటెక్టివ్ టెస్ట్ పరీక్షలు నిర్వహిస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం ఆయన ఇక్కడ మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ పై కేసు నమోదు అయిన తర్వాత ఆయన అర్థం పర్థం లేని మాటలు మాట్లాడు తున్నారని దుయ్యబట్టారు. కేసులను తప్పుదోవ పట్టించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనవసర వ్యాఖ్యలు చేయడం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న పది సంవత్సరాలు దేశంలో కాకుండా ప్రపంచంలో ఎక్కడ జరగని అవినీతి కల్వకుంట్ల ఫ్యామిలీ చేసిందని ఆరోపించారు. కేవలం 54 కోట్లే కాకుండా కేల కోట్లు అవినీతి జరిగిందని, అవి బయటకు వస్తాయనిభయంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నారని రామచంద్రగౌడ్ తెలిపారు.

ఏతప్పుచేయనివారు అయితే నిర్భయంగా కేసులను ఎదుర్కోవాలని హితవు పలికారు. నార్కోటెస్ట్ చేస్తే మొత్తం బండారం బయట పడుతుందని అన్నారు. అన్ని వార్గలను మోసం చేసిన కుటుంబ పార్టీ టీఆర్ఎస్ అన్నారు. కేవలం రాజకీయంగానే కాకుండా నిరుద్యో యగులను, ఉద్యోగులను, యువతను, కుల సంఘాలను, అన్ని వర్గాలను ఎంతో మోసం చేశారని అన్నారు. గతంలో అన్నింటికీ తానే బాధ్యత అని చెప్పి ఇప్పుడు అధికారుల మీద రుద్దడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తప్పు చేసేది వారి కుటుంబం అయితే కేసులు వచ్చేసరికి అధికారుల మీద రుద్దడం టీఆర్ఎస్ నాయకులకుఅలవాటుగా మారుతుందని అన్నారు. తెలంగాణ సంపద మొత్తం దోచుకొని విదేశాలకు తరలించి ఆర్థిక వనరులు అన్ని దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పాపమే నేడు కేసుల రూపంలో వస్తుందని నిజనిజాలు తొందర్లోనే బయట పడతాయని రామచంద్రగౌడ్ పేర్కొన్నారు.

# వాటర్ ట్యాంక్‌ల నిర్మాణానికి స్థల పరిశీలన



వాటర్ ట్యాంక్‌ల నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్, తహశీల్దార్ శ్రీనివాస్ మున్సిఫలన కమీషనర్ రామకృష్ణారావు అధికారులు

**నర్సాపూర్ జనవరి 18. ప్రభాతవార్త :** నర్సాపూర్ పురపాలక సంఘానికి అమృత్ 2.0 పథకంలో భాగంగా 13 లక్షల లీటర్ల సామర్థం గల రెండు రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకులు మంజూరి అయ్యాయి, ఈమేరకు శనివారం ఈ మంచినీటి ట్యాంక్ నిర్మించేందుకుగాను మున్సిపల్ చైర్మన్ శ్రీ దుర్గప్పగారి అశోక్ గౌడ్, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిఫల్ కమిషనర్ పి. రామకృష్ణారావు లతో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ మేరకు నర్సాపూర్ పురపాలక సంఘం పరిధిలోని 9 వ వార్డు లో ఒకటి మరియు 4 వ వార్డులో ఒక ట్యాంక్ నిర్మాణం చేయుటకు గాను మున్సిపల్ చైర్మన్ శ్రీ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ గారు, తహసిల్దార్ శ్రీ శ్రీనివాస్ గారు, కమిషనర్ శ్రీ పి. రామకృష్ణారావు గార్లతో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగింది. నర్సాపూర్ పట్టణంలో ఈ ట్యాంకుల పనులు ప్రారంభోత్సవానికి ఈనెల 19న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహగారు ఈ ట్యాంకుల పనులు ప్రారంబిస్తారని మున్సిఫల్ అశోక్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల యాదగిరి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సిద్ధిరామిరెడ్డి, మున్సిఫల్ మేనేజర్ వి. మధుసూదన్, మున్సిపల్ ఇంజనీర్ కిష్టయ్య, సర్వేయర్ అభిలాష్, శానిటరీ ఇన్స్పెక్టర్ సల్ల మురళి, వర్క్ ఇన్స్పెక్టర్‌భూపాల్, జవాన్లుఎల్లం, స్థానికనాయకులు తదితరులుపాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతుల పంపిణీ



నర్సాపూర్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతుల ప్రధానం చేస్తున్న ఎంపిడివో మధులత తదితరులు

**నర్సాపూర్ జనవరి 18. ప్రభాతవార్త :** మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నర్సాపూర్ పట్టణంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు నర్సాపూర్ ఎంపీడీవో మధులత చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ ముగ్గుల పోటీలో మొదటి బహుమతి శ్రావణి కి రాగా రెండవ బహుమతి ఉమా కు, మూడో బహుమతి చిక్కి కీ రాగా నాలుగో బహుమతి సుజాతకు వచ్చింది. ఈ మేరకు నర్సాపూర్ లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొంది విజేతలైన వారికి ఎంపీడీవో మధులత బహుమతులను అందజేసి విజేతలైన మహిళలను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల బీఆర్ఎస్ ది కపట ప్రేమ

### కాంగ్రెస్ చేవెళ్ల ఇంచార్జి పామెన భీమ్ భరత్

**షాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** బి ఆర్ ఎస్ రైతుల పట్ల కపట ప్రేమను ప్రదర్శిస్తుందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జి పామెన భీమ్ భరత్ అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ రైతు దీక్ష చేపట్టడాన్ని ఆయన తీవ్రంగాఖండిస్తూ శనివారం మండల కేంద్రంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. మిగులు బడ్జెట్గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పుల పాలు చేశాడన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 13 నెలలు కావస్తుందని మహిళలకు ఉచిత బస్సు రూ.500 కే వంట గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 60వేల ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ ఏఎంసీ చైర్మన్ సురేందర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, డిసిసి ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మంగలి చెన్నయ్య, పామెన నర్సింలు, ఎఎంసి డైరెక్టర్ అక్తర్ బాషా, నాయకులు రామ్ రెడ్డి, చల్లా మాధవరెడ్డి, వెంకట్ రెడ్డి, పెంటారెడ్డి, అశ్వక్ అలీ, చెన్నయ్య, అశోక్, మల్లేష్, రమేష్, అస్మత్ పాషా, సురేందర్, రవీందర్, నర్సింలు, బందయ్య, సత్యం, పాల్గొన్నారు.

# శ్రీరాంనగర్ కాలనీకి విద్యుత్ సౌకర్యం



శ్రీరాంనగర్ కాలనీలోనూతనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ను ఏర్పాటు చేసిన వార్డు కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్ .గోడ రాజెందర్ తదితరులు

**నర్సాపూర్ జనవరి 18. ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10 వ వార్డు శ్రీరాంనగర్ కాలనీలో వార్డు కౌన్సిలర్ వనముల బుచ్చేష్‌యాదవ్ కృషితో నూతనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు 10 వ వార్డు శ్రీరాంనగర్ కాలనీలో చాలా రోజుల నుండి విద్యుత్ సమస్య తో కాలనీవాసులు అనేక అవస్థలు పడ్డారు. ఈ కాలనీలో కరెంటు సక్రమంగా సరఫరా కాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజల సమస్యను తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్ 11వ వార్డు కౌన్సిలర్ గోడ రాజేందర్, విద్యుత్ అధికారులు, కాలనీవాసుల సహాయ సహకారాలతో నూతన 165 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది.

దీంతో చాలా రోజుల నుండి విధ్యుత్ సమస్యలతో అవస్థలు పడుతున్న కాలనీవాసులకు ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో విద్యుత్ సౌకర్యం కలిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు వార్డు కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బుచ్చిష్‌యాదవ్ తో పాటు 11వ వార్డు కౌన్సిలర్ గోడ రాజేందర్, వార్డు అధికారి దుర్గయ్య, కాలనీ వాసులు మిర్యాల చంద్రశేఖర్, విజయలక్ష్మి, విద్యుత్ ఫోర్ మెన్ బుచ్చయ్య, లైన్‌మెన్ బిక్షపతి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు .

## మైనర్ మానసిక దివ్యాంగురాలిపై అత్యాచారం

### -హత్నూర మండలంలో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

**హత్నూర జనవరి 18, ప్రభాతవార్త:** మానసిక దివ్యంగురాలైన మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం చేసి గర్భవతిని చేసిన సంఘటన హత్నూర మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. మండలంలోని ఒక గ్రామానికి చెందిన సుమారు 16 సంవత్సరాల మానసిక దివ్యాంగురాలు అయిన బాలికపై గుర్తుతెలియని వ్యక్తులు అత్యాచారానికి పాల్పడటంతో అమ్మాయి గర్భం దాల్చింది. అమ్మాయి ఆర్యోగ్యం క్షీణించడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా గర్భం దాల్చిన విషయం వెలుగు చూసింది. సంబంధిత మండల స్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికారులకు సమాచారం ఇవ్వడంతో అమ్మాయి గర్భం దాల్చడానికి దారి తీసిన విషయాలపై మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

అత్యాచారానికి పాల్పడ్డ వారిని కూడా గుర్తించలేని పరిస్థితుల్లో బాధితురాలి మానసిక స్థితి ఉన్నట్లు తెలిసింది. బాధితురాలి తల్లిదండ్రులు కూలి చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నారు. బాధితురాలికి తల్లిదండ్రులు, ఒక సోదరుడు ఉన్నట్లు తెలిసింది. ఈ విషయమై హత్నూర ఎస్ఐని సంప్రదించగా ఈ ఘటనకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్డిఓ సరస్వతి

**చిన్నశంకరంపేట, జనవరి 18, ప్రభాతవార్త:** మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు మహిళా సంఘాలు ఎంతో దోహదపడుతాయని డీఆర్డీవో సరస్వతి అన్నారు. శనివారం చిన్నశంకరంపేట పట్టణంలోని ఐకెపి కార్యాలయంలో నిర్వహించి వివోఏల సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా సంఘాలకు బ్యాంకు, స్త్రీనిధి ద్వారా రుణాలను అందించాలన్నారు. తీసుకున్న రుణాలతో చిరు వ్యాపారం చేస్తూ మహిళా సంఘం సభ్యులు ఆర్థికంగా ఎదగాలన్నారు. అలాగే మహిళా సంఘం సభ్యులు బ్యాంకు ద్వారా తిసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం వెంకట్, ఏపీఎం లక్ష్మీనారాయణ, సీసీలు యశోద, రాజు, నాగరాజు, కిషన్‌లు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ




సిఎం సహాయనిధి చెక్కులను అందిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, జనవరి 18, ప్రభాతవార్త:** సీఎం సహాయనిధి ఆపత్కాలంలో ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల పరిధి గజగట్లపల్లి గ్రామానికి చెందిన అంజయ్య, కిషన్‌లు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా చెక్కులు మంజూరయ్యాయి. అంజయ్యకు 20వేలు, కిషన్‌కు 44వేల రుపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్, మల్లేష్, లక్ష్మణ్, వెంకటయ్య, శివకుమార్‌లు అందించారు. ఈ సందర్భంగా చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి

**చిన్నశంకరంపేట, జనవరి 18, ప్రభాతవార్త:** మండల పరిధి ఖాజాపూర్ గ్రామానికి చెందిన ఐటి ఉద్యోగి యాదగిరి గుండెపోటుతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే కొర్విపల్లి గ్రామానికి చెందిన పశు వైద్యుడు వెంకటస్వామి శనివారం అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందగా ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మడూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త రమేష్ అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా ఆయన్ను పరామర్శించారు. ఆమె వెంట బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు, స్వామి, పోచయ్య, రమేష్, వేణు, బస్వరాజ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై రంగంపేటలో పోలీసుల అవగాహన



ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ మహమ్మద్ గౌస్ మియా

**కొల్చారం, జనవరి 18 ప్రభాతవార్త** సైబర్ నేరాలపై మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ మియా ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అఖిలపక్షాల నాయకులతో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహమ్మద్ గౌస్ మియా మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను మోసం చేయడానికి వివిధ రూపాల్లో ఫోన్ చేసి ఓటీపీ నెంబర్ చెప్పాలని, మీకు బంపర్ ప్రైస్ వచ్చిందని, లోన్ సాంక్షన్ అయిందని మోసం చేసేందుకు ఏవేవో మాయ మాటలు చెప్పినా ఎవరికి కూడా ఓటీపీ నెంబర్‌ను షేర్ చేయవద్దన్నారు. ఇలాంటి మోసాలు చాలా జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్, అరిగె రమేష్ కుమార్, ముప్పిడి కృష్ణ, దుర్గేష్ గౌడ్, గౌస్, కామిని ప్రభాకర్, గొండ కృష్ణ, గంగయ్య, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు ఉన్నారు.

## అనుమతి లేని క్లినిక్, డయాగ్నటిక్ సెంటర్లను సీజ్ చేసిన డీఎంహెచ్‌వో



క్లినిక్‌ను సీజ్ చేస్తున్న డీఎంహెచ్‌వో గాయత్రి దేవి

**హత్నూర జనవరి 18, ప్రభాతవార్త:** ప్రభుత్వ అనుమతి లేకుండా నిర వ్యహిస్తున్న ఒక డయా గ్నటిక్ సెంటర్, ప్రైవేట్ క్లినిక్‌ను శనివారం సీజ్ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గాయత్రిదేవి తెలిపారు. మండల కేంద్రమైన హత్నూరలో ఎలాంటి అను మతులు లేకుండా విజయ దయా గ్నటిక్ సెంటర్, సాయి భవాని ప్రైవేట్ క్లినిక్‌ను సీజ్ చేసినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా జిల్లాలో ఎక్కడ క్లినిక్ గానీ, డయాగ్నటిక్ సెంటర్లు నిర్వహిస్తేశాఖపరమైన కఠినచర్య తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష


నవోదయ ప్రవేశ ఎంపిక పరీక్ష రాస్తున్న విద్యార్థులు

**వర్గల్, జనవరి 18 ప్రభాతవార్త:**
జవహర్ నవోదయ విద్యాలయ వర్గల్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికై శనివారం ఎంపిక పరీక్షను ఉమ్మడిమెదక్‌జిల్లాలోని 30 పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని విద్యాలయ ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మొత్తం 6465 మంది విద్యార్థులకు గానూ 4359 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 2106 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్ష ఉమ్మడి మెదక్ జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడానికి సహకరించిన మూడు జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులకు, సిబ్బందికి ప్రిన్సిపాల్ రాజేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటరు నమోదును వేగంగా పూర్తి చేయాలి
### -ఎమ్మెల్సీ అభ్యర్థి మధనం గంగాధర్


విద్యార్థి బుక్ డిపో నిర్వాహకులతో మధనం గంగాధర్

**గజ్వేల్ టౌన్, జనవరి 18 ప్రభాతవార్త:**
పట్టభద్రుల ఓటరు నమోదును వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్సీ అభ్యర్థి మధనం గంగాధర్ నిర్వాహకులను కోరారు. గజ్వేల్ పట్టణంలో పట్టభద్రుల ఓటరు నమోదు చేస్తున్న విద్యార్థి బుక్ డిపోను సందర్శించి పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో నాలుగు జిల్లాలకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయని, అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళి ఉపాధ్యాయులు, అధ్యాపకులను కలిసి తనకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కనకయ్య, కిషన్, బాబు, పరమేష్, సత్యం, బాలరాజు, పట్టభద్రుల యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాగుకు యోగ్యం కాని భూముల సర్వే


భూముల వివరాలను తెలుసుకుంటున్న అధికారులు

**మర్కుక్, జనవరి 18 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పాములపర్తి, మర్కుక్ గ్రామాల్లో సాగుకు పనికిరాని భూములను శనివారం రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జరుగుతున్న సర్వేను మండల ప్రత్యేకాధికారి బాలకృష్ణ, తహసీల్దార్ ఆరీఫా, ఎంపిడిఓ అశోక్‌కుమార్, ఏఓ అనిల్‌కుమార్, ఆర్ఐ శ్రీధర్‌లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు భరోసా పథకంలో భాగంగా భూములను సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూభారతి పోర్టల్‌లోని సాగుకు యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందని, రోడ్లు, పరిశ్రమలు, లేఅవుట్‌లు, ప్రభుత్వం సేకరించిన భూములు, రాళ్లు రప్పలు, సాగుకు పనికిరాని భూములకు వర్తించదని తెలిపారు. భూముల సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విష్ణు, కార్యదర్శి, ఈజీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన బాలికను తల్లికి అప్పజెప్పిన గజ్వేల్ పోలీసులు




**గజ్వేల్, జనవరి 18 (ప్రభాతవార్త):**
అదృశ్యమైన బాలికను రెండు గంటల్లోపే తల్లికి అప్పజెప్పినట్లు గజ్వేల్ సిఐ సైదా పేర్కొన్నారు. వివరాలిలా ఉన్నాయి. గజ్వేల్ పట్టణానికి చెందిన మోతె మైసమ్మ భర్త యాదగిరిల కూతురు పున్నమ్మ(3) 17వ తేదీ రాత్రి 10 గంటలకు తప్పిపోయినట్లు గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే అప్రమత్తమైన గజ్వేల్ సిఐ సైదా అతని సిబ్బంది వెంకటేష్, నరేందర్, కృష్ణ, రాజులు గ్రూపులుగా ఏర్పడి ఐఓసి చుట్టుపక్కల ఉన్నటువంటి సిసిటివి కెమెరాలలో వెతికి సుమారు 12 గంటలకు తప్పిపోయిన బాలికను గుర్తించి పాప తల్లిదండ్రులను పిలిపించి పూర్తి వివరాలు కనుక్కొని తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు. తప్పిపోయిన బాలికను రెండు గంటలలోపు పోలీసులు గుర్తించి అప్పజెప్పడంతో స్థానికులు అభినందించారు. ఫిర్యాదు రాగానే వెంటనే స్పందించిన గజ్వేల్ సిఐ సైదా మరియు పోలీస్ సిబ్బందిని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ, గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డిలు అభినందించారు.

## అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలి
### -మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, జనవరి 18 (ప్రభాతవార్త):**
అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు అందించాలని, ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల్లో కేవలం30శాతంమందిని మాత్రమే లబ్ధిదారులుగా గుర్తించి మిగిలిన వారికి మొండిచేయి చూపడం మంచిదికాదని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విమర్శించారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల, ప్రభుత్వ పెద్దల మాటలు కోటలు దాటేటట్లు ఉంటే అమలులో మాత్రం గడప దాటడంలేదని విమర్శించారు. ఎన్ని లక్షల మందికైనా ఎటువంటి కోతలు లేకుండా రేషన్‌కార్డులు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ లక్షలాది మంది దరఖాస్తు చేసుకోగా గ్రామసభల్లో ప్రదర్శించాలని, దరఖాస్తు పెట్టుకున్న వారిలో 40 శాతం మంది లబ్ధిదారులను కూడా గుర్తించలేదన్నారు.
ఏ ప్రాతిపదికన రేషన్ కార్డుల లబ్ధిదారులను గుర్తించారో కనీసం ఆ మార్గదర్శకాలు పాటించకుండా గ్రామసభల్లో నిర్ణయం చేయాల్సిన లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వమే గ్రామాలకు పంపడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలలో కోతలు విధించకుండా అర్హులైన వారందరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అర్హులైన లబ్ధిదారులను అందరినీ ఏకంచేసి ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు..


గజ్వేల్‌లో ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు


నారాయణ ఖేడ్‌లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో అభిమానులు


పూలమాలవేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం


మాజీ సిఎం ఎన్‌టిఆర్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు

# ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

**గజ్వేల్‌లో..**
**గజ్వేల్/గజ్వేల్ టౌన్, జనవరి 18 ప్రభాతవార్త:**
స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ చిరస్మరణీయుడని సీనియర్ నాయకుడు నాయిని యాదగిరి, వేముల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఎన్‌టి.రామారావు వర్ధంతి సందర్భంగా గజ్వేల్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ చేసిన సేవలు మరువలేనివని, సామాజిక విప్లవానికి నాందివేసిన మహానేత అన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, చేనేత వస్త్రాల పంపిణీవంటి కార్యక్రమాల ద్వారా ఎంతోమంది పేదకుటుంబాలలో వెలుగులు నింపిన వ్యక్తి ఎన్‌టిఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్‌టిఆర్ జయంతి, వర్ధంతినిఅధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు.
ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ అభిమానులు నల్ల రాము, చింతశ్రీనివాస్,వెంకటనరసింహారెడ్డి, నర్సింగరావు, వేముల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, రాచకొండ శ్రీనివాస్, మట్టయ్యచౌదరి, వేణుగోపాల్‌రావు, నారాయణస్వామి, బుజ్జి, మోచె ప్రభాకర్ పాల్గొన్నారు.

**నారాయణఖేడ్‌లో..**
**నారాయణఖేడ్, జనవరి 18 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టీ.రామారావు రాష్ట్రానికి, సిని రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన వీరాభిమాని నారాయణఖేడ్ పట్టణానికి చెందిన అర్థం విశ్వనాథం అన్నారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని ఎస్.వి.ఎస్ ఏజెన్సీలో ఎన్టీరామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అరిపించారు. ఈ సందర్భంగా అర్థం విశ్వానాథం మాట్లాడుతూ ఆయన హయాంలోనే బీద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ఆదుకున్న ఘనత ఆయనకే దక్కింది.
కేంద్ర ప్రభుత్వం ఏన్టీఆర్‌కు భారత రత్న అవార్డును ప్రకటించాలని ఆయన అభిమానులు కోరుతున్నారు. కాగా తెదేపా పార్టీ తరపున నారాయణఖేడ్ ప్రాంతంలో 60 వరకుసభ్యత్వనమోదు కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో తెదేపా పార్టీ ముందుకు వచ్చేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్ రూరల్‌లో..**
**టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్**
**హుస్నాబాద్‌రూరల్,జనవరి18,ప్రభాతవార్త:**
పటేల్,పట్వారీల వ్యవస్థను రద్దు చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్ అన్నారు.శనివారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ రాష్ట్రానికి చేసినసేవలు,తీసుకున్నచారిత్రాత్మక నిర్ణయాలను గురించి వివరించారు. ఆయన హయాంలోనే రాష్ట్రంలోని ప్రజలకు రెండు రూపాయలకే కిలోబియ్యం పథకం అమలుచేసిన విషయాన్ని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు వరియోగుల శ్రీనివాస్,మహ్మద్ షారుక్ ,వరికోలు రవిందర్,మల్లగౌడ్, మహమ్మద్ హస్సన్, నర్సిరెడ్డి, వెంకటేష్, ఐలయ్యతో పాటు ఉన్నారు.

**మాజీ సిఎంకు ఘనంగా నివాళులు**
**రామచంద్రాపురం, జనవరి 18, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని శనివారం మండలంలోని శ్రీనివాస నగర్ కాలనీలో, పటాన్‌చెరులో ఘనంగా జరుపుకున్నారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్‌టిఆర్‌ఎస్ చేసిన సేవలను నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో కరికె సత్యనారాయణ, అశోక్‌కుమార్, వినోద్, ఆకుల క్రిష్ణగౌడ్, బివి రావు, ఎండి రఫీక్, యండి నయిమ్, యండి నజీర్, ధర్మరావు, సురేష్, నరేష్, రాంచంద్రయ్య యాదవ్, ఎన్ రాములు, వి సాయిలు, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడిలో దొంగతనం


దొంగతనం వివరాలు సేకరిస్తున్న ఎస్ఐ బాలరాజు గౌడ్

**రామాయంపేట, జనవరి 18, ప్రభాతవార్త :**
రామాయంపేట పట్టణంలోని ఎల్లమ్మ టెంపుల్ నందు రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గుడి లోపలికి వెళ్లి గుడి తాళం పగులకొట్టి దొంగతనానికి పాల్పడినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. దేవాలయంలో ఉన్న డబ్బుల హుండీనీ దొంగిలించి అందులో ఉన్న 20 వేల రూపాయల వరకు దొంగతనం చేసి హుండీనీ గుడివెనుక పడవేసి వెళ్లిపోయారని ఆ గుడి అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## శ్రీ శీతల మాత నల్ల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

### అమ్మవారిని దర్శించుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసినిరెడ్డి.

**నర్సాపూర్ జనవరి 18. ప్రభాతవార్త :**
గత రెండు రోజులుగా నర్సాపూర్ పట్టణంలో శ్రీ శీతల మాత నల్ల పోచమ్మ తొమ్మిదవ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు. ఈ నల్ల పోచమ్మ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నల్ల పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్స్ ఉహాసినిరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరినీచల్లంగా చూడాలని అదేవిదంగా ఆయురారోగ్యాలతో సుఖసంపదలతో పాడి పంటలతో విలసిల్లే వదిదంగా చూడాలని ఆమె అమ్మవారిని వేడుకున్నారు.అంతేగాక ఈ ఆలయంలో జరిగిన హోమం అర్చన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ఈ అన్నదాన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ లతోపాటు ఇతర నాయకులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వార్షిక ఉత్సవాలకు విచ్చేసిన జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డిని, బండారి గంగాధర్‌ల తో పాటు ఇతర నాయకులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవులు ,బండారి సాయి కిరణ్, గణేశ్, కుమ్మరి నాగ రాజు, గుర్రాల భూపాల్, ఆలయ కమిటీ సభ్యులుహన్మంతురమణారావు,దండుదశరథ, చౌటిజగదీశ్వర్,ఎల్లపురం శ్రీను, కొండిదుర్గేష్, కొండినాగభూషణం, శ్రీకాంత్,భక్తులు పాల్గొన్నారు.


శ్రీ శీతల మాత నల్ల పోచమ్మ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసినిరెడ్డి తదితరులు

## పంచముఖి చౌరస్తాగా నామకరణం



పంచముఖి చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన బోర్డు

## 18వ వార్డులో ముగ్గుల పోటీలు

**గజ్వేల్/గజ్వేల్ టౌన్, జనవరి 18 ప్రభాతవార్త:**గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో వెంకటేశ్వరస్వామి ఆలయం పక్కన ఐదు దారులు ఒకే దగ్గర కలిసి ఉండడంతో ఆ కూడలికి పంచముఖ చౌరస్తాగా నామకరణం చేసి శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్ ఆధ్వర్యంలో నామకరణ బోర్డునుఏర్పాటు చేశారు. అనంతరం వెంకటేశ్వరస్వామి ఆలయ పురోహితుడు శేషం శ్రీనివాసచార్యులు పూజలు నిర్వహించారు. అలాగే ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలు మాట్లాడుతూ 18వ వార్డులో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం, పంచముఖ చౌరస్తాగా నామకరణం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం, కొండ పోచమ్మ మాజీ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, నేతి శ్రీనివాస్, కైలాస ప్రభాకర్, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు నర్సింగ రావు,ఆకుల దేవేందర్, అమరేందర్‌రావు,మల్లేశంగౌడ్, ఐసిడిఎస్ సూపర్వైజర్‌లక్ష్మి, డాక్టర్‌భవాని, ఉపాధ్యాయురాలు సుజాత పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

## రూ.2.25 లక్షల ఎల్‌ఓసి అందజేత


: బాధితునికి ఎల్‌ఓసి పత్రం అందజేస్తున్న మాజీ ఎంపిపి, మాజీ జెడ్‌పిటిసి

**మర్కుక్, జనవరి 18 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన మన్నె వెంకటయ్య కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నాడు. విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రంలు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుల దృష్టికి తీసుకుపోగా బాధితునికి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన రూ.2 లక్షల 25వేల ఎల్‌ఓసి పత్రాన్ని శనివారం బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్‌ఎస్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిసిసెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య, నాయకులు కిష్టాగౌడ్, బేతి నరేందర్‌రెడ్డి, మాజీ మండల యూత్ అధ్యక్షుడు కరుణాకర్, గ్రామ అధ్యక్షుడు మహేష్, శ్రీనివాస్‌గౌడ్, చెక్కలి రాములు, కో-ఆపరేటివ్ డైరెక్టర్ తలకొక్కుల రాములు, జుట్టు సుధాకర్, బేతి మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, దుర్గాప్రసాద్‌గౌడ్, మ్యాకల శ్రీనివాస్, బోయిని మల్లేష్, తాడెం గణేష్, తాడెం బాబు, మేర వెంకటేష్, పోచయ్య, నర్సింలు, కనకయ్య, మన్నె రఘుపతి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన చాడ

**హుస్నాబాద్‌రూరల్,జనవరి18,ప్రభాతవార్త:**పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, బిజెపి సీనియర్‌నాయకులు చిట్టిగోపాల్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి శనివారం రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పరామర్శించిన వారిలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్‌తో పాటు పార్టీ నాయకులు ఉన్నారు.

## షీటీమ్‌పై విద్యార్థినులకు అవగాహన



విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్న షీటీమ్ బృందం

**గజ్వేల్, జనవరి 18 ప్రభాతవార్త:**
ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో శనివారం షీటీమ్ బృందం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు మాట్లాడుతూ మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందవచ్చు అనే అంశంపై, ర్యాగింగ్, ఈవ్‌జీటింగ్, పోక్సో, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల ఫోన్‌కాల్స్, మాటలు నమ్మవద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సోషల్ మీడియాకు ఎంత దూరంగా ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావద్దన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వల్ల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి, షీటీమ్ కానిస్టేబుల్ మహేష్, భరోసా సెంటర్ సిబ్బంది వినోద, సోని, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## లబ్దిదారుల ఎంపిక సజావుగా నిర్వహించాలి


అన్నాసాగర్‌లో రేషన్‌కార్డు లబ్దిదారుల సర్వేను పరిశీలిస్తున్న డిపిఓ సాయిబాబ

**జిల్లా పంచాయితీ అధికారి సాయిబాబ**
**జోగిపేట,జనవరి 18,ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేయబోతున్న పథకాలకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయితీ అధికారి సాయిబాబ అన్నారు. శనివారంనాడు మండల పరిధిలోని అన్నాసాగర్, పోసానిపేట గ్రామాలలో అధికారుల బృందం ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటింటి రేషన్‌కార్డుల పరిశీలనతీరును ఆయన స్వయంగా పరిశీలించారు. సర్వేలో ఏలాంటి తప్పులకు అవకాశం ఇవ్వొద్దని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా అధికారులు సర్వే నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆయనవెంబడి అధికారులు ఉన్నారు.

## జవహర్ నవోదయ పరీక్షకు 169 మంది గైర్హాజరు

**జోగిపేట, జనవరి18,ప్రభాతవార్త:** జవహర్ నవోదయ పరీక్షకు మండలంలో మొత్తం 169మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారిక్రిష్ణ తెలిపారు. జోగిపేటలోని డాన్‌బాస్కో స్కూల్, జిల్లాపరిషత్ బాయ్స్ హైస్కూల్‌లలో ఈ పరీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ రెండు కేంద్రాల్లో కలిపి మొత్తం 342 మంది విద్యార్థులు హాజరవాల్సి ఉండగాకేవలం 173మంది విద్యార్థులుమాత్రమేపరీక్ష రాసారు. మిగతావారు గైర్హాజరయ్యారు.

# నేడు కొమురవెల్లి మల్లన్న పట్నంవారం

### హైదారాబాద్ నుంచి తరలిరానున్న వేలాది మంది భక్తులు
### భారీ ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు

**కొమురవెల్లి, జనవరి 18,ప్రభాతవార్త :**
కొమురవెల్లి క్షేత్రం పట్నంవారానికి సిద్ధమైంది. మల్లన్న బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘటం నేపథ్యంలో శనివారం సాయంత్రం హైదారాబాద్‌కు చెందిన వేలాది మంది భక్తులు తరలివచ్చారు. లక్షలాది మంది తరలివచ్చే మహాజాతర ప్రారంభానికి ఆలయ ఈవో రామాంజనేయులు, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు.పట్నంవారం అంటేసంక్రాంతి పర్వదినం తర్వాత వచ్చే మొదటి ఆదివారాన్ని పట్నంవారంగా పిలుస్తారు. మల్లన్న యాదవుల ఆడబిడ్డ అయిన మేడలాదేవిని వివాహమాడిన నేపథ్యంలో యాదవులకు ఈవారం అత్యంత ప్రీతకరం. హైదారాబాద్‌కు చెందిన యాదవ భక్తులు శనివారం ఇంటిల్లిపాదిగా ఇక్కడికి చేరుకుంటారు. కాళ్లు, చేతులు శుభ్రంగా చేసుకోకుండానే స్వామి వారిని నేరుగా ధూళి దర్శనం చేసుకుంటారు. ఆదివారం తెల్లవారుజామునే తలనీలాలు సమర్పించి పుణ్యస్నానమాచరిస్తారు. బోనం తయారు చేయడానికి స్థానికంగానే కూరగాయలు, మట్టికుండలు కొనుగోలు చేస్తారు. మల్లన్నకు బెల్లంపాయసంతో బోనం తయారు చేసి పట్నం వేసి సహపంక్తి భోజనం చేస్తారు. స్వామి వారిని దర్శించుకొని ఒడిబియ్యం సమర్పిస్తారు. అలాగే స్వామి వారికి తోబుట్టువు అయిన ఎల్లమ్మకు బోనాలు నివేదిస్తారు. మరుసటి రోజైన సోమవారం హైదారాబాద్‌కు చెందిన యాదవ పూజారుల సంఘం ఆధ్వర్యంలో పెద్దపట్నం వేసి అగ్నిగుండాలను దాటుతారు. తరువాత వచ్చే ఆదివారాన్ని లస్కర్ వారంగా పిలుస్తారు.


సిద్దిపేట స్వామి వారి ఆలయం

## స్వామివారిని దర్శించుకున్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్



ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను సన్మానిస్తున్న అర్చకులు

**కొమురవెల్లి, జనవరి 18, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామిని శనివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చైర్మన్ హోదాలో మొదటిసారి మల్లికార్జునస్వామిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఆయనవెంట మాజీ ప్రజాప్రతినిధులు సిలివేరు సిద్దప్ప, బిఆర్ఎస్ నాయకులు ఎర్రల్ల మహేష్, పుట్ట కనక రాజు, కనకమల్లేష్, బండి రమేష్, విరాట్‌బాబు పాల్గొన్నారు.

## పిఆర్‌సి వెంటనే అమలు చేయాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, జనవరి 18, ప్రభాతవార్త:**
పిఆర్‌సి వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మాజీరాష్ట్ర ఉపాధ్యక్షులు జి.తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తడకపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. జూలై 2023నుంచి రావాల్సిన పిఆర్‌సిని వెంటనే అమలుచేయాలన్నారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావాల్సిన 5డిఎలను వెంటనే విడుదల చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మెడికల్, జిపిఎఫ్ లోన్స్ పార్ట్ ఫైనల్స్ బకాయిలు ఉపాధ్యాయులకు రావాల్సిన నిధులు విడుదల చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులు విడుదలచేయడంతోపాటు విద్యారంగసమస్యలను పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టిపిటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణ, హెచ్ఎం కనకయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో అర్హులను ఎంపిక చేస్తాం

**సిర్గాపూర్, జనవరి 18, ప్రభాతవార్త:**
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు (రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా) అర్హులైనవారికి అందించాలన్న లక్ష్యంతో గ్రామాల్లో సర్వే నిర్వహించి ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తామని ఎంపిడిఓ మల్లార్‌నాయక్ అన్నారు. ప్రజలు గ్రామసభలకు హాజరుకావాలని ఎంపిడిఓ మల్లార్‌నాయక్ సూచించారు.

## కిషన్‌నాయక్‌తండాలో నీటినిల్వ కుంట



కిషన్‌నాయక్‌తండాలో వాటర్‌షెడ్ ఆధ్వర్యంలో నీటినిల్వ కుంట దృశ్యం

**సిర్గాపూర్, జనవరి 18, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని కిషన్‌నాయక్‌తండాలో వాటర్‌షెడ్ ఆధ్వర్యంలో నీటి నిల్వకుంటను ఏర్పాటుచేశారు. గిరిజనరైతుల గట్టుప్రదేశం భూముల్లో భాగర్భ జలవనరులను పెంచేందుకు నీటికుంటలు ఉపయోగపడతాయని గ్రామ వసుంధర సేవక్ నాందేవ్ తెలిపారు. రైతులు ఎలాంటి ఖర్చులను భరించకున్నా వాటర్‌షెడ్ ఆధ్వర్యంలో నీటికుంటలను నిర్మిస్తామన్నారు.

## మాజీ సిఎం యన్‌టిఆర్‌కు ఘన నివాళి



మాజీ సిఎం ఎన్‌టిఆర్‌కు నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

**జహీరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ సిఎం, ప్రముఖ సినీనటులు నందమూరి తారకరామారావు వర్ధంతిని పట్టణంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని రాంనగర్ చౌరస్తాలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపినాయకులు ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీకౌన్సిలర్లు బండమీది శ్రీనివాస్, సురష్, కె.రాంచందర్, డికె వెంకటేశ్వర్, శికారిగోపాల్, చెంగల్‌జైపాల్, టి.శివన్న, క్రిష్ణ, విజయకుమార్, నాగరాజ్, శికారి శ్రీనివాస్, విఠల్, తుక్కన్న, సయ్యద్ జమీర్, శికారి సంజీవ్, చెంగల్ అందజయ్య, రాములు, చెన్‌మల్లు తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటిద్దాం
## అధిక దిగుబడులు సాధించుకుందాం

**నాగల్‌గిద్ద, జనవరి 18, ప్రభాతవార్త:**



రైతులకు పంటల సాగుకై సూచనలు చేస్తున్న ఏఓ ప్రవీణ్‌చారి

మండలపరిధిలోని ఉల్‌పల్లి గ్రామశివారులో రైతులు సాగుచేస్తున్న జొన్న పంటలను మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్‌చారి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఏఓ ప్రవీణ్‌చారి పంటల అధికదిగుబడికి రైతులకు పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈఓ సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి అందచేసిన ఎమ్మెల్యే

**నిజాంపేట్, జనవరి 18, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని దామరచెరువు గ్రామానికిచెందిన పోగుల విట్టయ్య అనారోగ్యానికి గురికావడంతో కార్పొరేటర్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుకునేందుకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి పథకంలో 2లక్షల రూపాయలను మంజూరు చేయించి శనివారం బాధితకుటుంబానికి అందచేశారు. కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు రాములుసేట్, మాజీ ఎంపిటిసిసభ్యులు కృష్ణ, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాత పంటలను పండిద్దాం-ఆరోగ్యంగా జీవిద్దాం

**-రేజింతల్ పాత పంటల జాతరలో డిడిఎస్ మహిళా సంఘాలు**



రేజింతల్‌లో పాత పంటల జాతరను డప్పులు వాయిస్తూ స్వాగతం పలుకుతున్న దృశ్యం

**న్యాల్‌కల్, జనవరి 18, ప్రభాతవార్త:**
పాతపంటలు (కొర్రలు, సజ్జలు, సామలు, జొన్న, తైదలు) లాంటి పోషక విలువగల పంటలను పండించి ఆహారంగా తీసకుంటే ఆరోగ్యంగా ఉంటామని హద్నూర్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలపరిధిలోని రేజింతల్ లో డిడిఎస్ నిర్వహిస్తున్న 25వ పాతపంటల జాతరను రేజింతల్‌లో నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న ఎడ్లబండ్లను గ్రామస్థులు, మహిళా రైతులు, మహిళాసంఘాల బాధ్యులు బాజాలు కొడుతుండగా కోలాటాలు ఆడుతుండగా, జానపద గేయాలు ఆలపిస్తుండగా ఘనంగా స్వాగతం పలికారు. ప్రతిరైతు తనకుగల వ్యవసాయభూమి లో కొంతలో అయినా పాతపంటలను పండించాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. పాతపంటల విత్తనాలు మునిగిపోకుండా తమవద్ద అందుబాటులో ఉన్న పాతపంటల విత్తనాలతో పంటలను సాగు చేసుకోవాలని డిడిఎస్ కార్యకర్త కమలమ్మ సూచించారు. కార్యక్రమంలో డిడిఎస్ మహిళా సంఘాల బాధ్యులు విజయలక్ష్మి, జాతర కో-ఆర్డినేటర్ మంజుల, వినయ్‌కుమార్, అల్గోల్ చుక్కమ్మ, చిన్న నర్సమ్మ, చంద్రమ్మ, బాలయ్య, డిడిఎస్, కెవికె సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమఫలితాలు సాధించేదిశగా ప్రధానోపాధ్యాయులు కృషిచేయాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త:**
జిల్లాలో పదవతరగతి పరీక్షలలో ఉత్తమఫలితాలు సాధించేదిశగా సంబంధిత ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో పదవతరగతి పరీక్షలనిర్వహణ, ఉత్తమఫలితాలు సంబంధిత అంశాలపై జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులందరు ఇచ్చినప్రొఫార్మాను నింపాలని, పరీక్షలలో ఫెయిల్ అయ్యే విద్యార్థులను గుర్తించి వారు ఏ అంశాలలో వెనకబడ్డారో తెలుసుకుని వాటిలో ఉత్తీర్ణత పొందేవిధంగా వారిపై ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు. ప్రత్యేక తరగతుల ద్వారా విద్యాబోధన జరగాలన్నారు. 10వతరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులందరినీ కళాశాలలో చేర్పించేబాధ్యత ప్రధానోపాధ్యాయులు తీసుకోవాలని, ఎట్టిపరిస్థితులలో కూడా వారిని డ్రాప్ అవుట్‌కాకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వపాఠశాలల్లో నిరుపేదవిద్యార్థులు చదువుతారని, పాఠశాలల్లో మౌలిక వసతులు పెంచేవిధంగా ప్రయత్నిస్తున్నామని, పిల్లలకు కాన్సెప్ట్ అర్థమయ్యే విధంగా బోధించాలని, విద్యార్థులలో ఆలోచన శక్తి, సృజనాత్మకత పెంచే విధంగా బోధించాలని తెలిపారు. జిల్లాలో పాఠశాలకు వెళ్ళని పిల్లలను గుర్తించే సర్వేను అందరూ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించి బడి బయట పిల్లల వివరాలు సేకరించి వారిని పాఠశాలలో చేర్పించాలని చెప్పారు. పిల్లలు ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం పగడ్బందీగా అమలు జరగాలని చెప్పారు. గ్రౌండ్ బేస్ లెర్నింగ్ అన్ని పాఠశాలల్లో అమలు జరగాలన్నారు. జిల్లాలోని 96 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు ప్రధానోపాధ్యాయులందరు ఎస్ఎస్‌సీ మార్చి-2025 పరీక్షలలో 98.5 శాతం ఉత్తీర్ణత సాధిస్తామని కలెక్టర్‌కు హామీ ఇచ్చారు. జిల్లాలలోని 739 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి, జిల్లాలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ, కేజీబీవీ, టీఎస్ఎంఎస్ అన్నిరకాల రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు) ప్రిన్సిపళ్లు, స్పెషల్ ఆఫీసర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

**-రేడియల్ రోడ్డు భూబాధితులకు ఎమ్మెల్యే భరోసా**



రైతులతో సమావేశం అయిన ఎమ్మెల్యే గూడెం మహీపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 18, ప్రభాతవార్త:**
తెల్లాపూర్ మున్సిపల్‌పరిధిలోని ఉస్మాన్‌నగర్ రేడియన్‌రోడ్డులో భూమిని కోల్పోతున్న రైతులకు మెరుగైన నష్టపరిహారం అందేలా తనవంతు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గూడెం మహీపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఉస్మాన్‌నగర్‌వార్డు కార్యాలయంలో రోడ్డు భూబాధితులు, హెచ్ఎండిఏ అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈసందర్భంగా రైతులు తమకు ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. తమకు పరిహారం అందచేస్తే భూమిని అందించేందుకు వెనకాడమని రైతులు ఎమ్మెల్యేకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహీపాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు మెరుగైన టిడిఆర్ అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎండిఏ ముఖ్యప్రణాళిక అధికారి రవీందర్‌రెడ్డి, నాయకులు చిట్టి ఉమేష్, పర్నా శ్యామ్‌రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేక్‌కు ఘన సత్కారం



ఎమ్మెల్యే వివేక్‌ను సన్మానిస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, జనవరి 18, ప్రభాతవార్త :
చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సిద్దిపేట మీదుగా సిరిసిల్ల వెళ్తున్న క్రమంలో రంగధాంపల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాకి అనంద్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో మాల కుల సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి

**మేడ్చల్, జనవరి 18, ప్రభాతవార్త:** మాజీముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వవర్ధంతిని మేడ్చల్‌లో ఆయన అభిమానులు నిర్వహించారు. మేడ్చల్‌పట్టణంలో ఆయనవిగ్రహనికి టిడిపిపార్టీ కార్యకర్తలు, అభిమానులు నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు వాసు, శేఖర్‌చౌదరి, సుధాకర్, భాస్కర్, రాంబాబు, మౌలానా, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, శ్రీపాల్‌గౌడ్, రాజేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ 18 నెలల తరువాత రికవరీ



పోగొట్టుకున్న వ్యక్తికి ఫోన్ అందజేస్తున్న అదనపుఎస్పీ అడ్మిన్ మహేందర్

**మెదక్ రూరల్, జనవరి 18, ప్రభాతవార్త:**
పోగొట్టుకున్న మొబైల్‌ను 18నెలల తరువాత రికవరీ చేయడం జరిగిందని, ధైర్యాన్నికోల్పోకుండా సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ అన్నారు. శనివారం పోలీసుప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పెంటయ్య అనేవ్యక్తి మొబైల్‌ను ఔరంగబాద్ గ్రామంలో 2023 జూన్‌లో మిస్ చేసుకున్నాడని, అతను వెంటనే పోలీస్ స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఫోన్‌నెంబర్, ఐఎంఈఐనంబర్‌ను సిఈఐఆర్ పోర్టల్‌నందు అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. ఆమొబైల్‌ను గతవారం ఉత్తర ప్రదేశ్‌లో ఆన్‌చేయడం జరిగిందని, సిఈఐఆర్ పోర్టల్ నుండి సమాచారం సేకరించి మొబైల్ దొరికిన వ్యక్తికి 94 బిఎన్ఎస్ఎస్ ప్రకారం మెదక్ జిల్లా పోలీస్‌కార్యాలయం నుండి అతనికి నోటీసు పంపడం జరిగిందని, అతను భయపడి కొరియర్‌ద్వారా జిల్లా పోలీస్‌కార్యాలయానికి మొబైల్‌ను పంపించడం జరిగిందన్నారు. కాబట్టి మొబైల్ పోయినవెంటనే ధైర్యాన్ని కోల్పోకుండా సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదుచేసుకోవాలి అని సూచించారు. మొబైల్‌ను బాధితుడికి అందించడంలో కృషిచేసిన ఎండి లాయక్ అలీ, ఎం.మహేందర్‌గౌడ్ లను అభినందించారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయినా వారు వెంటనే కేంద్రప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్)లో పూర్తి వివరాలు నమోదుచేసి పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చుని, ఒకవేళ పోగొట్టుకున్నవ్యక్తులకు కంప్యూటర్‌పరిజ్ఞానం లేనియెడల ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ఒక పోలీసు అధికారిని ఈ సిఈఐఆర్ పోర్టల్‌కు బాధ్యతాధికారిగా నియమించడం జరిగిందని, అతనిని పోలీసుస్టేషన్‌కు వెళ్లి సంప్రతించిన అతను సిఈఐఆర్ పోర్టల్‌లో నిక్షిప్తం చేస్తాడని వివరించారు. తద్వారా కోల్పోయిన ఫోన్‌ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈపోర్టల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

## క్రీడలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట

**కడ్తాల్ జనవరి 18, ప్రభాతవార్త :** తెలంగాణరాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్‌ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందని టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో నిర్వహించిన మైసిగండి ప్రీమియర్ లీగ్ (ఎంపిఎల్) విజేతలకు శ్రీనివాస్‌గౌడ్ మొదటిబహుమతిని అందించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడలకు పెద్దపీటవేసి దేశంలోనే తెలంగాణలో అత్యుత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తుందన్నారు. మొదటి విజేతలకు (మైసిగండి 11స్టార్ టీమ్) కు శ్రీనివాస్‌గౌడ్ ద్వారా రూ.30116ల నగదుబహుమతి అందించగా, రెండో బహుమతి (ఆశ్రిద్) చౌహాన్ విజేతలకు మాజీవార్డుసభ్యులు రాందాస్ నాయక్ రూ.16116ల నగదు బహుమతి అందించారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యల సాధనే నా ధ్యేయం

**రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘాల అధ్యక్షులు: చంద్రం**



భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

**సిద్ధిపేట రూరల్, జనవరి 18, ప్రభాతవార్త :**
భవననిర్మాణ కార్మికులకు రావాల్సిన ప్రభుత్వ పథకాలు, కార్మికులకు ఉపాధి అవకాశాలను అందించేలా తనవంతు కృషి చేస్తానని భవన నిర్మాణ కార్మికులసంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం అన్నారు. జిల్లాకేంద్రంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 31న కార్మికులచే చలో హైదారాబాద్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అంజయ్య కార్మికభవన్‌లో నిర్వహించే చలో హైదారాబాద్‌కు భవననిర్మాణ రంగాల కార్మికులు అధికసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులకు ప్రమాద బీమా రూ.10లక్షలు అమలుచేయాలన్నారు. బెల్టుషాపులతో కార్మికుల కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని వెంటనే బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల సమస్యలసాధనే ధ్యేయంగా తనవంతు కృషిచేస్తానని తెలిపారు. సమావేశంలో సంఘంప్రతినిధులు తోట్ల పరుశరాములు, నాయిని రామస్వామి, తుడి అంజయ్య, కొమ్మగళ్ల కృష్ణ, తంద్ర రామన్న, ఆకుల ప్రశాంత్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేసిన కార్పొరేటర్

**రామచంద్రాపురం, జనవరి 18, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్ కాలనీలో అనారోగ్యంతో అవస్థలు పడుతున్న పేదలు కార్పొరేటర్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుకునేందుకు శనివారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్, ఏఈ దివ్యతేజ, డీఈఓ నరేందర్, యూబిడి మేనేజర్ మానసలతో కలిసి పంపిణీ చేసి బస్తిదర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ కబ్జాకు గురైన స్థలంలో పార్కును నిర్మించేలా కృషిచేసిన కార్పొరేటర్ పనితీరును కాలనీవాసులు ప్రత్యేకంగా అభినందించారు.

**-మల్లికార్జున్ నగర్‌లో బస్తీ దర్శన్...**
శ్రీనివాస్‌నగర్‌కాలనీలో శనిరవాం బస్తీదర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తీదర్శన్‌లో అధికారులతో కలిసి కార్పొరేటర్ కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ పార్కులో మిగిలిపోయిన పనుల నిర్మాణానికి (పార్క్ ఎంట్రన్స్ బోర్డు, గేట్, వాకింగ్ ట్రాక్‌లో టైల్స్, పార్క్‌లో పలు కాషన్ బోర్డులు) ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయిస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రఘురాంరెడ్డి, అరుణ్ సింగ్, బలరాం, క్రిష్ణరెడ్డి, శ్రీనివాస్, కిష్టయ్య, శ్రీరామ్, భద్రయ్య కోటేశ్వరరావు, శంకర్ యాదవ్, నర్సింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలరాజు మృతి బిఆర్‌ఎస్‌కు తీరనిలోటు



బాధిత కుటుంబసభ్యులను ఓదారుస్తున్న
ఎమ్మెల్యే పద్మదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త:**
మెదక్‌పట్టణం నవాపేటకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ కార్యకర్త గుండు బాలరాజు శనివారం మృతిచెందగా, ఈవిషయం మున్సిపల్ వైస్‌చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ ద్వారా తెలుసుకున్న మెదక్ మాజీఎమ్మెల్యే, బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరిసుభాష్‌రెడ్డి, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్‌లు బట్టి జగపతి, కృష్ణారెడ్డిలు మెదక్‌పట్టణంలోని నవాపేటకు చేరుకొని బాలరాజు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలరాజు కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాలరాజు మృతిచెందడం చాలా బాధాకరమని అన్నారు. బిఆర్ఎస్‌పార్టీకి తీరనిలోటు అని అన్నారు. 2001నుండి తెలంగాణ ఉద్యమంలో మాతోపాటు చురుకుగా పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారని, పార్టీపిలుపు మేరకు అన్నికార్యక్రమాల్లో చురుకైనకార్యకర్తగా పనిచేశాడని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీపరంగా కార్యకర్త కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వీరివెంట మెదక్ మున్సిపల్ వైస్‌చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, పట్టణపార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కౌన్సిలర్లు విశ్వం, ఆర్కే శ్రీనివాస్, జయరాజ్, శంకరంపేట్ ఆర్ మండలపార్టీ అధ్యక్షులు పట్లోరి రాజు, నాయకులు లింగారెడ్డి, మోచి కిషన్, శంకర్, సుమన్, మధు, కృష్ణ, గొండా స్వామి, నగేష్, గట్టేష్, రమేష్, రాజు కుమార్ తదితరులు ఉన్నారు.

## క్షతగాత్రుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



రోడ్డుప్రమాద క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**సిర్గాపూర్, జనవరి 18, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన సిర్గాపూర్‌కుచెందిన ఉమ్మెగని రాములు కుమారుడు సాయికుమార్ ఇటీవల రోడ్డుప్రమాదానికి గురై పట్టణంలోని ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్నట్లు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి క్షతగాత్రుడిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి డాక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే సూచించారు. మాజీ ఎమ్మెల్యేవెంట యువనాయకులు నర్సగౌడ్, రమేష్, కళ్యాణ్, బన్నీ, రాములు, శివ, కార్తీక్, లడ్డు, మహేష్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

## శ్రీనల్లపోచమ్మకు ఘనంగా బోనాలు



శ్రీశీతలమాత నల్లపోచమ్మ వార్షికోత్సవంలో బోనాలను ఊరేగిస్తున్న మహిళలు

**నర్సాపూర్, జనవరి 18, ప్రభాతవార్త:**
నర్సాపూర్‌పట్టణంలో గత రెండురోజులుగా శ్రీశీతలమాత నల్లపోచమ్మ దేవాలయ 9వ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. మొదటిరోజున అమ్మవారికి ప్రత్యేకపూజలు, లక్షపుష్పార్చన, అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలు జరుగగా, రెండవరోజు చండీహోమం, సామూహికబోనాల ఊరేగింపు, అమ్మవారికి ప్రత్యేకపూజలు ఎంతోనిష్టగా జరిగాయి. ఈ పూజాకార్యక్రమాలు ఆలయపూజారి వేదపండితులు హరిప్రసాద్‌శర్మ బృందం వేదమంత్రాల మధ్యన వైదికనిర్వహణతో జరిగింది. అమ్మవారికి సామూహికబోనాలు అంగరంగవైభవంగా ఊరేగించారు. రెండురోజుల పాటు నర్సాపూర్‌పట్టణంలో శీతలమాత నల్లపోచమ్మ వార్షికోత్సవ ఉత్సవాలను ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతినిత్యం అన్నదానకార్యక్రమం నిర్వహించారు. అన్నదానకార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలోపాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయకమిటీసభ్యులు, నిర్వాహకులు హన్మంతురమణారావు, దండుదశరథ, చౌటిజగదీశ్వర్, ఎల్లపురం శ్రీనివాస్, శ్రీకాంత్, కొండి దుర్గేష్, నాగభూషణం, భక్తులు పాల్గొన్నారు.

## షాబాద్ లో కంటి వైద్యశిబిరం

**షాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** షాబాద్ మండలకేంద్రంలోని అంబేద్కర్ యువజనభవన్‌లో వెల్స్పన్ ఫౌండేషన్, ఎల్.వి.ప్రసాద్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వెల్స్పన్ ఫౌండేషన్ జిఎం సురేఖ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ క్రమంతప్పకుండా కంటిపరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్యశిబిరంలో 120మంది పాల్గొని కంటిపరీక్షలు చేయించుకున్నారని, అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేయడంతోపాటు శస్త్రచికిత్స చేయిస్తామన్నారు. కార్యక్రమంలో 20మందికి ఆపరేషన్ కోసం 26 మందికి కంటి అద్దాల కొరకు వైద్యులు సూచించారు.